తరిగొప్పులలో కేక్ కట్ చేస్తున్న శ్రేణులు

రఘునాథపల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు : చిన్నపెండ్యాలలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు

బచ్చన్నపేటలో కేక్‌కట్ చేస్తున్న ఇర్రి రమణారెడ్డి, నాయకులు

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన శ్రేణులు
- పటాకులు పేల్చి సంబురాలు

జనగామలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్

జనగామ, జూలై 24 (నమస్తే తెలంగాణ) : కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొడ మహేశ్, సుల్తాన్ గోవిందర్‌రెడ్డి, ఫయాజ్, వడ్ల కొండ శివ, సోషల్ మీడియా కన్వీనర్ తుంగ సతీశ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు నిరుత్సాహపడొద్దని, తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, మండల నాయకులు దామెర ప్రభుదాస్, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, చెన్నూరి సంజీవ, వంగ రామరాజు, బెల్లం రాజు, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, నేతుల సత్తయ్య, అంకం శ్రీనివాస్, భూస యాదయ్య, యాటెల్లి ఉప్పలయ్య, ఎడ్ల బాబు, పాండ్యాల రాజు, చింతల సంజీవ, కాత కృపయ్య, చింతల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనగామ ఏఎంసీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, నాయకులు గైని శ్రీనివాస్, గూడ కిరణ్, శివరాత్రి రాజు, మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీశ్‌గౌడ్, ద్వావర యాకయ్య, సురేశ్, రాజు, రఘు, బాలరాజు, శ్రీనివాస్, రోహిత్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : కేటీఆర్ జన్మదిన వేడుకలను చిన్నపెండ్యాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి జగన్నాథం, మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, దేవస్థానం మాజీ డైరెక్టర్ గుంపుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు తాళ్లపల్లి క్రాంతికుమార్, మల్కాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, నాయకులు మంతెన రాజు, శాగ వెంకటేశ్వర్లు, బొగం రాజేందర్, శాగ శ్రీనివాస్, యాకయ్య, నిరంజన్‌రెడ్డి, రాజిరెడ్డి, గడ్డమీది మహేందర్, నారాయణగిరి సుగ్రీవాచారి, వడ్డపెల్లి యుగెంధర్, మాచర్ల యాదగిరి, రామ్, నాగవెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య నేతలు వడ్డపల్లి మల్లారెడ్డి, కర్ణాల వేణుగోపాల్, ప్రతాపరెడ్డి, నరేందర్, అనిల్‌రెడ్డి, భిక్షపతి, సిద్ధిరాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, చారీ, కైసర్, షబ్బీర్, జావీద్, పడిగెల కరుణాకర్ రెడ్డి, కవ్వం కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్, మున్నా, మాధవరెడ్డి పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్‌నాయక్, మాజీ సర్పంచులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, కిరణ్‌నాయక్, మాజీ మండల అధ్యక్షుడు నీరేటి సుధాకర్, నాయకులు పాతూరి తిరుపతిరెడ్డి, సల్మాన్‌రెడ్డి, గుడికందుల నరహరి, గోపగోని రవి, కొన్నె చంద్రయ్య, లాలు, పండుగ మల్లేశం, గద్దల విజయ్, పిట్టల రాజు, బెడుదం సుధాకర్, ఆమెడపు కిరణ్‌రెడ్డి, గద్దల కిరణ్, బాబు, మహేందర్, రాజ్ కుమార్, పులి సురేశ్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : కేటీఆర్ జన్మదిన వేడుకలను శ్రేణులు బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి, పటాకులు కాల్చి, ప్రజలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. నెల్లుట్లలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్లయశ్రీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి, నారో జు లింగమూర్తి, బర్ల మైసయ్య, నల్ల లక్ష్మయ్య, రాగుల మల్లికార్జున్, నల్ల రాహుల్, పేరబోయిన మల్లయ్య, ఏదునూరి నరేశ్, రిజ్వాన్, వంగ సతీశ్, శివరాత్రి సిద్ధులు, ఎడ్ల సుధాకర్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పేరం రాము, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, బీఆర్ఎస్ నాయకులు చెంచు రాజిరెడ్డి, బాకీ ప్రేమ్‌కుమార్, మసురం వెంకటనారాయణ, భూక్యా మంగ్యానాయక్, కాటూరి కృష్ణమూర్తి, మిట్టపల్లి వీరసోములు, ధరావత్ వెంకన్ననాయక్, మహేశ్‌నాయక్, రాజన్‌నాయక్, రాజ్‌కుమార్, మందుల మల్లేశ్, కమ్మగాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాము శ్రీనివాస్, ఎండీ సర్వర్‌ఖాన్, డాక్టర్ చిలుకమారి నాగేశ్వర్, గణేశ్, అంజయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గడ్ : మండలంలోని తమ్మడపల్లి(జి)లో కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేల్పుల యాదగిరి, మారపెల్లి కరుణాకర్, ఎండీ ఖాసీం, కొంతం నాగేశ్, పులిగిల్ల కుమార్, కృష్ణ, కుమార్, లక్ష్మణ్, మర్రి కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...

హాజరై కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, ఆకుల కుమార్, లకావత్ చిరంజీవి, సోమిరెడ్డి, చందర్‌రెడ్డి, మునిగాల రాజు, అశోక్, ప్రసాద్, జైపాల్‌నాయక్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

పాలకుర్తి: పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

నర్మెటలో కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కొడకండ్ల : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు

లింగాలఘనపురం : నెల్లుట్లలో వేడుకల్లో బీఆర్ఎస్ శ్రేణులు

పశ్చిమ బెంగాల్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

పశ్చిమ బెంగాల్‌లో కేక్ కట్ చేస్తున్న సతీశ్

కొడకండ్ల, జూలై 24 : మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు, పాలకుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్ పనుల నిమిత్తం పశ్చిమ బెంగాల్‌కు వెళ్లారు. అక్కడి మైతోందమ్‌కు చెందిన దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌కు వెళ్లిన సతీశ్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేటీఆర్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ, అక్కడి ప్రజలకు స్వీట్లు పంచి, కేక్ కట్ చేసి కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

బ్యాంకులను సందర్శించిన ఆర్డీవో

రఘునాథపల్లి, జూలై 24 : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకులను జనగామ ఆర్డీవో కొంరయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీపై బ్యాంకు మేనేజర్లను అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ అయిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం బ్యాంకుకు వచ్చిన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురం యుగెంధర్, ఏవో కాకి శ్రీనివాస్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

హరిప్రసాద్

జఫర్‌గఢ్, జూలై 24 : జఫర్‌గఢ్ (ఫుల్ అడిషనల్ చార్జ్)తహసీల్దార్‌గా బాషెట్టి హరిప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. జఫర్‌గఢ్ తహసీల్దార్‌గా పని చేస్తున్న అంబటి ఆంజనేయులు ఇటీవల నల్గొండకు బదిలీ అయ్యారు. జఫర్‌గఢ్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న బాషెట్టి హరిప్రసాద్‌ను తహసీల్దార్‌గా నియమించగా బాధ్యతలు చేపట్టారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డీపీవో

తరిగొప్పుల, జూలై 24 : మండలంలోని కనీలకంట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి అనిల్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో అలాం, కార్యదర్శి భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ పింగిళి ఉమ, కారోబార్ సిద్ధి రాములు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

బచ్చన్నపేట, జూలై 24 : మండలంలోని కేశిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్ గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సందర్శించారు. అక్కడ మౌలిక వసతులు, సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న బోధనపై అడిగి తెలుసుకున్నారు. కేశిరెడ్డిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందుతుం దా..? లేదా అని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా వండాలన్నారు. అనంతరం పాఠశాలలో పింకేశ్‌కుమార్ మొక్కలు నాటారు. ఎంపీడీవో రఘురామకృష్ణ, నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, కార్యదర్శి అనిల్‌రాజ్ పాల్గొన్నారు.

'కుక్కల బెడదపై చర్యలు'

పాలకుర్తి, జూలై 24 : గ్రామాల్లో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు డీఆర్డీవో, మండల ప్రత్యేక అధికారి మొగిలప్ప తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవడంతోపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ప్రతి బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రతి గురువారం పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారంలో డ్రై డే, వాటరింగ్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఈనెల 31వరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో రాములు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం చేపట్టాలి'

జనగామ, జూలై 24 (నమస్తే తెలంగాణ) : ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం క్షేత్రస్థాయిలో చేపట్టాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ మాదిగ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్‌మాదిగ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమావేశంలో కిశోర్ పాల్గొని మాటాడారు. వర్గీకరణపై ఆగస్టు ఆఖరి వారంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు. సందేన రవీందర్, జేరిపోతుల సుధాకర్, తాళ్లపల్లి కుమార్, గడ్డం సోమరాజు, చుంచు రాజు, కొడదేటి కుమార్, మచ్చ అబ్బయ్య, గువ్వల రవి, అల్వాల నర్సింగరావు, రవి, ఉదయ్, తేజ పాల్గొన్నారు.

ఎలాంటి నేమ్ బోర్డు లేకుండా తాళం వేసిన అటవీశాఖ కార్యాలయం

నేమ్ బోర్డు లేక అవస్థలు

చిల్పూరు, జూలై 24 : స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో గల అటవీశాఖ అధికారి కార్యాలయానికి ఎలాంటి నేమ్ బోర్డు లేకపోవడంతో ప్రజలలు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం ఎక్కడ ఉందో ఏమో తెలియక ఆందోళన చెందుతున్నారు. కార్యాలయం తీరు ఇలా ఉంటే మండలాలనికి ఒక బీట్ ఆఫీసర్‌తోపాటు ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు ఒక రేంజర్ ఉంటారు. వీరు ఏ మండలంలో ఏ అధికారి తిరుగుతున్నారో ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. కార్యాలయానికి నేమ్ బోర్డు, అధికారుల పేర్లతోపాటు ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రుణమాఫీ రెన్యువల్స్ వేగంగా పూర్తి చేయాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

దేవరుప్పుల, జూలై 24: ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేపట్టిన రుణమాఫీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బ్యాంకర్లను బుధవారం ఆదేశించారు. సింగరాజుపల్లి గ్రామీణ వికాస బ్యాంకులో ఇంటర్నెట్ సాంకేతిక లోపం వల్ల గత మూడు రోజులుగా రుణమాఫీ రెన్యువల్స్ ప్రక్రియ ఆగిపోడంతో రైతులు బ్యాంకు ముందు పడిగాపులు కాస్తున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ బుధవారం ఆ బ్యాంకును సం దర్శించారు. బ్యాంక్ మేనేజర్ కత్తి శ్రీనివాస్‌తో ఆయన మాట్లాడారు. సాంకేతిక సమస్యను అధిగమించి రైతులకు ఈ నెలాఖరు వరకు రుణమాఫీని వర్తింపజేయాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడి మాఫీ ప్రక్రియలో సమస్యలు ఉంటే వ్యవసాయ, బ్యాంకు అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. రుణమాఫీలో సాంకేతిక సమస్య లు ఉంటే ప్రభుత్వం ఆలస్యంగానైనా చెల్లిస్తుందని, రైతులు సంయమనం పాటించాలన్నారు. డీఏవో వినోద్‌కుమార్, త హసీల్దార్ హుస్సేన్, ఏవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాజు, ఏఈవో సాయికిరణ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు : కలెక్టర్

లింగాలఘనపురం, జూలై 24 : రైతులు ఆయిల్‌పామ్ సాగుతో అధికలాభాలు పొందవచ్చని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మండలంలోని వనపర్తిలో బోయినిపెల్లి రేణుక, బోయినిపెల్లి సతీశ్‌రావు, కౌదె రాములు సాగు చేసిన ఆయిల్‌పామ్‌ను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సాదకబాధకాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో మూడువేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయించాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే 440ఎకరాల్లో మొక్కలు నాటించినట్లు తెలిపారు. కోత రావడం మొదలైన ఏడేళ్ల వరకు ఎకరానికి రైతులకు రూ.70 నుంచి రూ.80 వేల ఆదాయం వస్తుందన్నారు.

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

వనపర్తి ఎస్సీ కాలనీ ఉపాధ్యాయురాలు శ్రీదేవిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. పాఠశాలను సందర్శించగా ఎస్సీకాలనీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గత నాలుగు నెలల నుంచి విధులకు రావడంలేదని కొందరు ఆరోపించారు. సెలవు పెట్టకుండానే గైర్హాజరవుతున్నారని అధికారులు తెలుపడంతో ఆగ్రహానికి గురైన కలెక్టర్ ఆమెను సస్పెండ్ చేయాలని డీఈవో రాముకు ఆదేశించగా వెంటనే డీఈవో అమలు చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఆ లోటు భర్తీ చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, బరువు తక్కువగా ఉన్న పిల్లల తల్లులతో వచ్చే బుధవారం ప్రత్యేక సమావేశం చేపట్టాలని సూచించారు. కార్యక్రమాల్లో జిల్లా ఉద్యానవన శాఖాధికారి కేఆర్ లత, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో రాము, తహసీల్దార్ వినయలత, ఉద్యానవనశాఖాధికారి రవికాంత్, ధీరజ్, ఎంఐ ఇంజినీర్ రామచంద్రతేజప్రశాంత్, ఏవో వెంకటేశ్వర్లు, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, హెచ్ఎం సత్తయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ, అంగన్‌వాడీ టీచర్లు గంగ, ఉమ, రేణుక పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

రఘునాథపల్లి, జూలై 24: మండలంలోని కుర్చపల్లి గ్రామంలో నూతన ఎన్పీడీసీఎల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఎన్పీడీసీఎల్ అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. గ్రామంలోని 116, 117 సర్వే నంబర్లో గల ఒక ఎకరం స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడానికి రూ.2.26కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని ఎన్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ టీ వేణుమాదవ్, ఏడీఈ మనోహర్‌రెడ్డి, ఏఐ రాహుల్, తాజా మాజీ సర్పంచ్ ప్రకాశ్‌రెడ్డి, తోటకూరి రమేశ్, సురేందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

'రైతు బీమాకు నమోదు చేసుకోవాలి'

చిల్పూరు, జూలై 24 : మండలంలోని మల్కాపూర్ రైతు వేదికలో రైతులు బీమా కోసం నమోదు చేసుకోవాలని ఏఈవో నర్సింహులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరూ రైతు బీమా పథకానికి నమోదు చేసుకోవాలన్నారు. 18నుంచి 59 యేళ్ల వయస్సు గల రైతులు అర్హులన్నారు. జూలై 28 లోపు అర్హులంతా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

డొమెస్టిక్ సిలిండర్‌ను వాడితే చర్యలు

పాలకుర్తి, జూలై 24 : వ్యాపారులు కమర్షియల్ సిలిండర్‌ను ఉపయోగించాలని డొమెస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తప్పవని కొడకండ్ల డీటీఎస్ దేవానాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు పాల్పడుతున్న షాపులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రీఫిల్లింగ్‌కు ఎలాంటి అనుమతులు లేవని, చట్టరీత్యా నేరమని, జనావాసాల్లో చేయకూడదని తెలిపారు.

చేర్యాల మార్కెట్ చైర్‌పర్సన్‌గా నల్లనాగుల శ్వేత ప్రమాణ స్వీకారం

బచ్చన్నపేట, జూలై 24 : చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన నల్లనాగుల శ్వేతావెంకటాచారి బుధవారం మార్కెట్ యార్డులో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లతో సహీ ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రైతు పక్షాన నిలిచి మార్కెట్‌ను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు జంగిటి విద్యానాథ్, రవీందర్‌రెడ్డి, రాములు, బాలరాజు, వెంకట్, సందీప్, సిద్ధులు, రవీందర్‌రెడ్డి, నర్సిములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

కొడకండ్ల, జూలై 24 : ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ జనగామ జిల్లా అధికారి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్‌పూర్ ఎస్‌హెచ్‌వో జీ భాస్కర్ రావు ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం గంజాయి, మాదక ద్రవ్యా